13 APR 2018

## యానాంలో అంబేద్కర్‌జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

### ఈనెల 14న యానాంలో భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల

**యానాం ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం లో భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలను ఈనెల 14 వతేదిన నిర్వహిస్తున్నట్లు డా.బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం, బీసీ ఐక్యవేదిక ప్రతినిదులు తెలిపారు.ఈమేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళిత,బీసీ వర్గాలు సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నా రు. 14 వతేది శనివారం స్థానిక అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో ఈవేడుకలను నిర్వహిస్తున్నామన్నా రు. ఈకార్యక్రమానికి విజయవాడ రైల్వేస్ డీఎస్ పి మోగా సత్తిబాబు, రాజమండ్రికి చెందిన నయనాల కృష్ణారావుతో ,విశిష్ఠ అతిధిగా యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ,కమిషనర్ గౌరీసరోజ పాల్గొంటారనితెలిపారు. ఉదయం స్థానిక పాతబస్టాండ్ లోనివివిధగ్రామాల్లోఉన్న అంబేద్కర్ విగ్రహాలకుపూలమాలలు వేసి నివాళులర్పించనున్నారన్నా రు. ఈకార్యక్రమంలో ప్రతినిదులు గిడ్ల చంద్రరావు, ఎంఏ సిరాజుద్దీన్ , మల్లవర్తి సుబ్బారావు, బడుగు బలరామ్ , లంకా వెంకన్నబాబు, బోళ్ల జోజి,పొవులూరి డేవిడ్ రాజు ,మోకా బుజ్జి తదితరులు తెలిపారు.

## రీజెన్సీ విద్యార్థుల ప్రతిభ

**యానాంప్రభన్యూస్ :** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో బైపీసీ విభాగంలో రీజెన్సీ విద్యార్థినిఅత్యుత్తమ ప్రతిభ కనబర్చి రీజియన్ టాపర్ గా నిలిచింది. కళాశాలలో మొత్తం 188మంది విద్యార్థులకుగాను 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తం 85 శాతం ఉత్తీర్ణత శాతంసాధిదారు. బైపీసీ విభాగంలో చింతా నిహారిక 983 మార్కులు సాధించి రీజియన్ టాపర్ నిలువగా తదుపరి రెండు స్థానాల్లో 980 మార్కులతో కె.ఉషాభాను, 977 మార్కు లతో ఎ. ఐశ్వర్యలు నిలిచారు. ఎంపీసీ విభాగంలో కెసత్యసాయి , 979 , అరిత్రోదామ్ 973 ,మహ్మద్ షారూబ్ 970 మార్కులతో కళాశాలలో ప్రదమ ,ద్వితీయ తృతీ యస్థానాలలో నిలిచారు. సీఈసీ విభాగంలో ఎస్. హేమల లితేశ్వరి 860 ,పాటి దేవి 803 మార్కులతో కళాశాల ప్రదమద్వితీయ స్థానాలలోనిలిచారు. ఈసందర్బంగా విద్యార్థులను కళాశాల ప్రతినిదులు తదితరులు అభినందించారు.

## క్రీడల్లో రాజీవ్ గాంధీ విద్యార్థులు ప్రతిభ

**యానాంప్రభన్యూస్ :** యానా ం విద్యాశాఖ పరిధిలో నిర్వహించిన జోనల్ స్థాయి రాష్ట్రస్థాయి పోటీలలో యానాం రాజీవ్ గాంధీ ఇంగ్లీషు మీడియం పాఠశాల చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిరీజియన్ లో ప్రదమ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా జాతీయ స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ బాస్కెట్ బాల్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని స్విమ్మింగ్ లోడివెంకటేష్, కాంశ్య పతకంసాదించారు. ఈసందర్గా విద్యార్థులు తర్ఫీదునిచ్చిన వ్యాయా మోపాధ్యాయుడు పివీకే మోహన్ లను విద్యాశాఖాధికారి కాలేసాయినాద్ ,హెచ్ ఎం జీవీవీసూర్యనారాయణ తదితరుల అభినందించారు. **పాఠశాలల వారీగా..** జోనల్ స్థాయిలో జరిగిన పోటీలలో రాజీ వ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 31 బహుమతులను ఎస్కీ పీపీజూనియర్. కళాశాల 25, రీజెన్సీ పబ్లిక్ స్కూల్ 14, డా. బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వపాఠశాల 111,ఎస్ కే ఎస్ బీవీఆర్ ఆర్ ఎన్ గవర్నమెంట్ హైస్కూల్ 5 , శారదా విద్యానికేత్ 15, సాయిజూనియర్ కాలేజ్ 11, యానాం పబ్లిక్ స్కూల్ 4, కేఎస్ జీజీ హైస్కూల్ 3 . ఎంజీజీ హైస్కూల్ 7, నారాయణ టెక్నో స్కూల్ 3,సీకే గవర్నమెంట్ హైస్కూల్ 2, కేజీఎస్ గవర్నమెంట్ హైస్కూల్ 1 బహుమతిని పలువిభాగాలలో గెలుపొందారు.

## ఇంటర్ ఫలితాలలో ఎస్కీ పీపీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**యానాం ప్రభన్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గవర్నమెం ట్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కళాశాలలోమొత్తం 139 మంది విద్యార్థులుగాను 67మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తం 48.2 ఉత్తీర్ణత శాతం సాధించారు. కళాశాల పరిధిలో సీఈసీ విభాగంలో కె.విజయలక్ష్మి 851 మార్కులతో ప్రదమస్థానంలో బైపీసీ లో కెచందు 837 మార్కులతో ద్వితీయ స్థానం ,ఎం పీసీ విభాగంలో వి.మధుసాగర్ 830 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నా రు. వొకేషనల్ విభాగంలో కె.అప్పారావు 877 మార్కులతో ఆర్ ఆదినారాయణ 860 మార్కులతో ప్రదమ ,ద్వితీయ స్థానాలలో నిలిచారన్నా రు.

13 APR 2018

# క్రీడా ప్రాజెక్ట్‌లకు కేంద్రం అంగీకారం : మంత్రి మల్లాడి

యానాం,ఏప్రిల్11,ప్రభాతవార్త

పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి,కారైకాల్,మాహే,యానాం రీజియన్‌లకు సంబంధించి మూడు క్రీడా ప్రాజెక్ట్‌లకు కేం ద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు పుదుచ్చేరి ఆరోగ్య,క్రీడాశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో కేంద్ర క్రీడాశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ భట్నాకర్‌ను కలిసి ఆయా అంశాలపై చర్చించినట్లు తెలిపారు.పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి మొత్తంగా 7 ప్రాజెక్ట్‌లు కేంద్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని,అయితే వీటిలో 3 ప్రాజెక్ట్‌లకు కేంద్రం అంగీకారం తెలిపినట్లు వివరించారు.ప్రధానంగా పుదుచ్చేరిలోని స్పోర్ట్స్‌కాంప్లెక్స్‌కు సంబంధించి ఖేల్ ఇండియా పథకంలో రూ.50 కోట్లను కేటాయించినట్లు తెలిపారు.అలాగే ఉప్పలం క్రీడా ప్రాంగణంలో 400 వందల మీటర్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు రూ.7 కోట్ల 50 లక్షలు, యానాం ప్రాంతంలో సావిత్రినగర్, గిరియాంపేట, క్రీడాప్రాంగణాల అభివృద్ధికి రూ.6 కోట్ల 80 లక్షలకు సంబంధించిన ప్రాజెక్ట్‌లకు కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు.ఈ మేరకు ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలను కేంద్రక్రీడలశాఖ మం త్రి, కార్యదర్శులకు పుదుచ్చేరి ప్రభుత్వం తరపున అందించడం జరిగిందన్నారు.జీవోలను త్వరలో విడుదల చేసి,నిధులను కేటాయించనున్నట్లు కార్యదర్శి తెలిపారన్నారు.మిగిలిన ప్రాజెక్ట్‌లకు యూసీలు సమర్పించిన అనంతరం పరిశీలన చేయనున్నారని,గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రధానప్రాజెక్ట్‌లకు



కేంద్రక్రీడలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌భట్నాకర్‌ను శాలువాతో సత్కరిస్తున్న మంత్రి మల్లాడి కృష్ణారావు

కేంద్రం అంగీకారం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని మంత్రి మల్లాడి తెలిపారు.యానాం మెట్టకూరులోని జవహర్ నవోదయ విద్యాలయం క్రీడా ప్రాంగణం అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు అందించడానికి అంగీకారం తెలిపిందన్నారు.

సాక్షి 13 APR 2018

# ఇంటర్ ఫలితాల్లో 'రీజెన్సీ' విజయకేతనం

- 983 మార్కులతో బైపీసీలో రీజియన్ టాపర్‌గా నిహారిక
- ద్వితీయ, తృతీయస్థానాలు కైవసం



బైపీసీలో రీజియన్ టాపర్ నిహారిక



ఎంపీసీలో రీజియన్ టాపర్ చెక్కా శ్రీజ



సీఈసీలో రీజియన్ టాపర్ లంకే రమ్య

యానాం: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బైపీసీ విభాగంలో రీజియన్ పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ మార్తాండ ప్రసాద్ గురువారం విలేకరులకు తెలిపారు. బైపీసీ విభాగంలో చింతా నిహారిక 983 మార్కులతో ప్రథమస్థానాన్ని, కె.ఉషాభాను 980 మార్కులతో ద్వితీయస్థానాన్ని, బి.ఐశ్వర్య 977 మార్కులతో తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఎంపీసీ విభాగంలో కె.సత్యసాయి, అరిత్రోదామ్ ఇద్దరూ సమానంగా 973 మార్కులతో కళాశాల ప్రథమ స్థానాన్ని, మహ్మద్ పారూక్ 970 మార్కులతో ద్వితీయస్థానాన్ని సాధించారని తెలిపారు. అదేవిధంగా సీఈసీ విభాగంలో ఎస్.హేమలలితశ్వరి 860 మార్కులతో ప్రథమ, పాటి దేవి 803 మార్కులతో ద్వితీయస్థానాన్ని పొందినట్లు తెలిపారు. మొత్తం 188 మంది పరీక్షకు హాజరుకాగా 157మంది పాసవ్వగా 85శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

**'శ్రీసాయి' విద్యార్థుల విజయభేరి**

ఇంటర్ ద్వితీయసంవత్సర పరీక్షాఫలితాల్లో శ్రీసాయిజూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరీ మోగించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.లోవరాజు గురువారం విలేకరులకు తెలిపారు. ఎంపీసీ విభాగంలో చెక్కా శ్రీజ 984మార్కులతో రీజియన్ టాపర్‌గా నిలవగా, చిక్కాల గౌతమ్ విశ్వాస్ 981 మార్కులతో రీజియన్ ద్వితీయ, బోడి దుర్గాప్రసాద్ 976 మార్కులతో రీజియన్ తృతీయ, కర్రి శివసాయి రామకృష్ణ 975 మార్కులతో నాల్గవ, 969 మార్కులతో ఐదో స్థానాన్ని సాధించిందని తెలిపారు. బైపీసీ విభాగంలో 976మార్కులతో బొర్రా శ్రీయరెడ్డి కళాశాల ప్రథమ, 973మార్కులతో కామూరి కృష్ణ ద్వితీయ, యాళ్ల సంతోషి తృతీయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. సీఈసీలో లంకే రమ్య 931 మార్కులతో రీజియన్‌లో ప్రథమ, 927 మార్కులతో వానంశెట్టి సరస్వతి ద్వితీయ, 893 మార్కులతో మేడా ధనవతి తృతీయ స్థానాలను, ఎంఈసీ గ్రూపులో డి.దుర్గాసాయిలక్ష్మి 907 మార్కులతో రీజియన్‌లో ప్రథమ, కేఎస్ఎ విశ్వనాథ్ 789మార్కులతో ద్వితీయస్థానాలను సాధించినట్లు తెలిపారు. మొత్తం 157మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 140మంది పాసవ్వగా 89శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. చైర్మన్ నల్లం నాగబాబు, రాములు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు.

**ప్రభుత్వ కళాశాలలో 48శాతం ఉత్తీర్ణత**

యానాం: యానాం శ్రీదుంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలు ఈ విద్యాసంవత్సరంలో మెరుగవడంతో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులను అభినందించారు. కళాశాలనుంచి మొత్తం 139మంది పరీక్షకు హాజరైతే 67మంది పాస్ అయ్యి 48.2శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సీఈసీలో 851మార్కులతో ఏ గ్రేడు, బైపీసీలో కె. చందు 887, వి.మధు సాగర్ 830 మార్కులు, ఎం.తనూజ 828 మార్కులు ఒకేషనల్‌లో కె. అప్పారావు 877, ఆర్.ఆదినారాయణ 860 మార్కులు సాధించారని వైస్‌ప్రిన్సిపాల్ ఖైదావన్ తెలిపారు.

## అంబేద్కర్, పూలే జయంతి వేడుకలకు ఏర్పాట్లు

యానాం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే జయంత్యుత్సవాలను 14న యానాంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్, బీసీ ఐక్యవేదిక ప్రతినిధులు గురువారం విలేకరులకు తెలిపారు. స్థానిక ఓల్డ్‌ఏజ్‌హోమ్‌లో జయంత్యుత్సవాలకు సంబంధించి పోస్టర్‌లను ఆవిష్కరించారు. శనివారం యానాం అగ్నికుల క్షత్రియకళ్యాణమండపంలో జరిగే కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. అంబేద్కర్ జయంతిని శనివారం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు పి.సిద్ధార్థకుమార్ తెలిపారు.

## క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

యానాం: రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో యానాం రీజియన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని వ్యాయామ ఉపాధ్యాయుడు వీకే మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషుమీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందడమే కాకుండా మొత్తం 31 బహుమతులును సాధించారన్నారు. జాతీయ స్థాయిలో సైతం పాల్గొని అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్‌లో కాంస్యపతకాలు పొందారన్నారు. ఎస్‌టీపీపీ జూనియర్ కళాశాల 25, రీజెన్సీపబ్లిక్‌స్కూల్ 14, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వపాఠశాల 11, ఎస్ఐఎస్‌పీఆర్ఎస్ ప్రభుత్వపాఠశాల 5, శారదా విద్యానికేతన్ 15, సాయి జూనియర్‌కళాశాల 11, యానాం పబ్లిక్‌స్కూల్ 4, కేఎస్‌జీజీ 3, ఎంజీటీబీహెచ్ స్కూల్ 7, నారాయణటెక్నోస్కూల్3, పీకే ప్రభుత్వపాఠశాల2, పీజేఎస్‌స్కూల్1 పతకం సాధించారు యన్నారు. వీరిని విద్యాశాఖాధికారి సాయినాథ్, హెచ్ఎం సూర్యనారాయణ అభినందించారు.

## సావిత్రినగర్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

యానాం: యానాం నియోజకవర్గానికి శివారునున్న మత్స్యకార గ్రామమైన సావిత్రినగర్ గ్రామంలో గత కొద్దిరోజులుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం సావిత్రినగర్ యూత్ ఆధ్వర్యంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు ఫిల్టర్ సరిగా చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అదేవిధంగా సరిపోయే విధంగా అధికంగా నీటి సరఫరా జరగాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా పీడబ్ల్యూడీ ఈఈకి సైతం వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాడి వీరాస్వామి, దోమ వీర్రాజు, సీహెచ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌జెడ్ పై మత్స్యకారుల వ్యతిరేకత

యానాం: పుదుచ్చేరిలో సీఆర్‌జెడ్(కోస్టల్ రెగ్యులేటరీ జోన్)పై గురువారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ అంతా రసాభసగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామపంచాయతీలకు చెందిన స్వచ్ఛంద సంస్థలు, మత్స్యకారసంఘాలు పాల్గొని ఇష్టానుసారంగా పద్ధతి లేకుండా చేస్తున్న సీఆర్‌జెడ్ డ్రాఫ్ట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపి సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు చెప్పి వాకౌట్ చేశారు. అధికారులు ఇచ్చిన పత్రాలు తమిళంలో లేకపోవడం, పీసీజెడ్ఎంఏ డ్రాఫ్ట్ వల్ల పర్యావరణంతో పాటు తమ జీవనోపాధి దెబ్బతింటుందని వారు పేర్కొన్నారు. గత నెల 28న యానాంలో సైతం సీఆర్‌జెడ్‌పై అభిప్రాయసేకరణ జరిగిన సంగతి తెలిసిందే.

13 APR 2018 ఈనాడు

# అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



ఆహ్వాన ప్రతులను చూపిస్తున్న ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు

యానాం: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను యానాంకు చెందిన బి.ఆర్.అంబేద్కర్ సంక్షేమ సంఘం, బీసీ ఐక్యవేదికల సంయుక్త నిర్వహణలో అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రతినిధులు గిడ్డి చంద్రరావు, ఎం.ఎ.సిరాజుద్దీన్, మట్టపర్తి సుబ్బారావు బృందం తెలిపారు. గురువారం ఉదయం స్థానిక ఓక్రిడ్జ్ హాల్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ జయంతి కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ప్రత్యేక ఆహ్వానితులుగా విజయవాడ రైల్వే విభాగం డీఎస్పీ మోకా సత్తిబాబు, రాజమహేంద్రవరానికి చెందిన నయనాల కృష్ణారావు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పురస్కారాలు సాధించిన ఉపాధ్యాయులకు, ప్రతిభావంతులైన యానాం విద్యార్థినీ విద్యార్థులకు, ప్రాంతీయ క్రీడాకారులకు సత్కారం ఉంటుందని వారు వివరించారు. ఈ సమావేశంలో బడుగు బలరాం, లంక వెంకన్నబాబు, బొళ్ల జోజి, మోకా బుజ్జి పాల్గొన్నారు.

## 20 లోపు కళాశాలల్లో చేరాలి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి సెంట్రలైజ్డ్ అడ్మిషన్ కమిటీ ఎంపిక చేసిన జాబితా ప్రకారం మెడిసిన్‌లో పీజీ సీట్లకు ఎంపికైన అభ్యర్థులు ఈనెల 20న మధ్యాహ్నం 3.30 గంటల్లోగా రుసుం చెల్లించి ఆయా కళాశాలల్లో చేరాలని సెంటాక్ కోఆర్డినేటర్ వీవీ రుద్రగౌడ తెలిపారు. పీజీ మెడిసిన్ సీట్ల భర్తీకి సంబంధించి వివాదాల పరిష్కారానికి ఆరోగ్యశాఖ డైరెక్టరేట్ ద్వారా ఒక అధికారిని నియమించారన్నారు. ఆయన సలహాలను తీసుకోవాలని తెలిపారు.

## యానాంలోనూ....

యానాం: స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాలలో విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో చింతా నిహారిక 983, కె.ఉషారాణి 980, బి.ఐశ్వర్య 977 మార్కులు సాధించినట్లు ప్రధానాచార్యుడు మార్కండప్రసాద్ తెలిపారు. ఎంపీసీలో కె.సత్యసాయి 973, అరిత్రోదాం 973, మొహమ్మద్ ఫారూక్ 970, సీఈసీలో ఎస్.హేమలలితేశ్వరి 860, పతి దేవి 803 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని, మొత్తం 188 మంది పరీక్షకు హాజరుకాగా 157 మంది ఉత్తీర్ణత సాధించి 85 శాతం సాధించామన్నారు. ఇంటర్ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు సాయి జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు ఎం.లోవరాజు తెలిపారు. ఎంపీసీలో చెక్కా శ్రీజ 984 యానాం టాపర్ కాగా, చిక్కాల గౌతమి విశాల్ 981, బోడి దుర్గాప్రసాద్ 976 మార్కులతో రీజియన్ టాపర్లుగా నిలిచారన్నారు. బైపీసీలో బి.శ్రియ రెడ్డి 976, కామూరి కృష్ణ 973, యాళ్ల సంతోష్ 967 మార్కులు సాధించారు. సీఈసీలో లంకె రమ్య 931 మార్కులతో యానాం టాపర్‌గా నిలిచిందన్నారు. వాసంశెట్టి సరస్వతి 927, మేడా లలిత 893 తర్వాత స్థానాలు దక్కాయన్నారు. ఎంఈసీలో డి.దుర్గా శ్రీలక్ష్మి 907, కె.ఎస్.ఎ.విశ్వనాథ్ 789 మార్కులు సాధించారు. కళాశాల నుంచి 157 మంది పరీక్షలు రాయగా 140 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ నల్లం నాగబాబు, నల్లం రాము, ప్రధానాచార్యుడు, అధ్యాపకులు అభినందించారు. శ్రీటంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 48.2 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఉప ఆచార్యుడు ఖైరాదాసన్ తెలిపారు. ఎంపీసీలో 20 మందికి 8, బైపీసీలో 38కి 15, సీఈసీలో 36కి 23, హెచ్ఈసీలో 21కి 6, సీఎస్ఈలో 26కి 15 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో వి.మధుసాగర్ 830, ఎం.తనూజ 828, బైపీసీలో కె.చందు 837, సీఈసీలో కె.విజయలక్ష్మి 851 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచారన్నారు. సీఎస్ఈలో కె.అప్పారావు 877, ఆర్.ఆదినారాయణ 860 ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారన్నారు.



చెక్కా శ్రీజ



లంకే రమ్య



డి.దుర్గాసాయిలక్ష్మి

## క్రీడాకారులకు సన్మానం

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పలు బహుమతులు గెలుచుకున్న రాజీవ్‌గాంధీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులను, వ్యాయామోపాధ్యాయుడు బీవీకే మోహన్‌ను విద్యాశాఖాధికారి కాలె సాయినాథ్ గురువారం సత్కరించారు. జోనల్ పోటీల్లో అధిక బహుమతులు సాధించడంతోపాటు, రాష్ట్రస్థాయి పోటీల్లో 31 బహుమతులు రాజీవ్‌గాంధీ పాఠశాలకు లభించాయి. జాతీయ స్థాయి ఈత పోటీల్లో వెంకటేష్ అనే విద్యార్థి కాంస్య పతకం సాధించాడు. ప్రధానోపాధ్యాయుడు గుత్తుల వెంకటసూర్యనారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

వెలుగు
తెలుగు దినపత్రిక
13 APR 2018

# నష్టపరిహారం, సిఎస్ఆర్ నిధులను విడుదల చేయాలి

## కేంద్ర పెట్రోలియంశాఖా ప్రతినిధులతో మంత్రి మల్లాడి భేటీ





యానాం, ఏప్రిల్11(వెలుగు విలేకరి): కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మత్స్యకారులకు సంబంధించిన సమస్యలను అతిత్వరలోనే పరిష్కారం కానున్నాయని పుదుచ్చేరి ఆరోగ్య,మత్స్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు ఢిల్లీ వెళ్లిన ఆయన కేంద్ర పెట్రోలియంశాఖా కార్యదర్శి కె.డి.త్రిపాఠి, సంయుక్త కార్యదర్శి అమర్‌నాథ్‌తో భేటీ అయ్యారు. ఈ మేరకు మత్స్యకారులకు సంబంధించిన సమస్యలను వివరించారు. గత ఆగస్టులో ఈ సమస్యలపై కేంద్ర పెట్రోలియంశాఖా మంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగిందని, ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నా నేటికి అమలుకాలేదని, వాటిని తక్షణం అమలు చేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టం వాటిల్లిన మత్స్యకారులకుగాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 16,800 మత్స్యకారులకు ఏడు నెలలకుగాను నెల ఒక్కింటికి రూ.6750 చొప్పున, యానాంకు చెందిన 5082 మత్స్యకారులకు ఏడున్నర నెలలకుగాను నెల ఒక్కింటికి రూ.6750 చొప్పున చెల్లించాల్సివుంది. దీనిపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో చెల్లించేందుకు అంగీకరించారని, అయితే వాటిని ఇంకా అమలు చేయలేదని అన్నారు. వీటిని తక్షణం అమలు చేసేలా చూడాలన్నారు. అదేవిధంగా సిఆర్ఎస్ నిధులకుగాను యానాంకు రూ.2కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.9 కోట్లు కూడా చెల్లించాలన్నారు. అదేవిధంగా ఇంటింటికి గ్యాస్‌పైప్‌లైన్‌కు సంబంధించి కూడా ఇటీవల టెండర్ పిలవడం జరిగింది. అయితే ఆ ప్రతిపాదనను కూడా తక్షణం అమల్లోకి తీసుకురావాలని మంత్రి మల్లాడి కోరారు. దీనిపై పెట్రోలియంశాఖాధికారులు మాట్లాడుతూ చమురు సంస్థలకు సంబంధించి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి చర్చించడం జరుగుతుందన్నారు. పైపులైనుకు సంబంధించిన కాంట్రాక్టర్ కొంత గడువు కోరారని, దీనితో పాటు బ్యాంకు గ్యారంటీ కూడా సమర్పించిన అనంతరం పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటటామని చెప్పడం జరిగిందని మల్లాడి అన్నారు. మత్స్యకారులకు ,చెల్లించాల్సిన పరిహారం రెండు చమురు సంస్థ(జిఎస్‌పిసి, ఓఎన్జీసీ)లలో ఎవరు చెల్లిస్తారో గానీ తక్షణం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మల్లాడి అన్నారు. ఈ నేపథ్యంలో అతిత్వరలోనే ఈ సమస్య పరిష్కారం కానుందని మంత్రి మల్లాడి ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
తెలుగు దినపత్రిక
13 APR 2018

# నవోదయ క్రీడా ప్రాంగణ అభివృద్ధికి నిధులు

యానాం, పెన్‌పవర్: యానాం మెట్టకూరులో గల జవహర్ నవోదయ విద్యాలయంలోని క్రీడా ప్రాంగణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇచ్చేందుకు అంగీకారం చేశారన్నారు. నవోదయకు సంబంధించి రెండు ప్రధాన క్రీడలు, ఇద్దరు కోచ్‌లను, కావాల్సిన సౌకర్యాలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) నుంచి ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు. దేశంలోనే తొలిసారిగా నవోదయకు శాయ్ నుంచి ఇవ్వడం ఇదే ప్రథమమన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న క్రీడాకారులకు సరైన సౌకర్యాలు ఉంటేనే జాతీయస్థాయికి రావడం అక్క ప్రతిభ కనబర్చడం జరుగుతుందని, అందుచేత రాష్ట్ర క్రీడాభివృద్ధికి కేంద్రం అత్యుత్తమమైన క్రీడా పరికరాలను ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం పలు శాఖలు కార్యదర్శులతో సమావేశమయ్యారు. రెండు రోజుల పర్యటన ముగించుకొని బుధవారం రాత్రికి పుదుచ్చేరికి చేరుకున్నారు.

# తప్పిపోయిన బాలుడను తల్లికి అప్పగింత

యానాం, పెన్‌పవర్ : తప్పిపోయిన మూగ, చెవిటి బాలుడను తల్లికి అప్పగించిన యానాం చైల్డ్‌లైన్ సిబ్బంది వివరాల ప్రకారం పెద్దపురంనకు చెందిన మూగ బాలుడు సోమవారం తప్పిపోయి కాకినాడ, అనంతరం యానాంలో మంగళవారం తిరుగుతూ చూడాగా పోలీస్ బీట్ ఆఫీసర్‌గా నిర్వహిస్తున్న పెయ్యాల గణేష్ బాలుడుని గుర్తించి స్థానిక జిక్రియనగర్‌లో ఉన్నా చైల్డ్‌లైన్ సిబ్బందికి అప్పగించి ఎస్పీ ఆదేశాలు మేరకు టి.వి స్క్రోలింగ్ ఇవ్వగా స్క్రోలింగ్ ద్వారా తల్లి తెలుసుకొని బుధవారం యానాం వచ్చి చైల్డ్‌లైన్ సిబ్బంది బీట్ ఆఫీసర్ సమక్షములో తల్లికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ వెల్ఫేర్ ఛైర్‌పర్సన్ చింతపల్లి లక్ష్మిబాయి, కోఆర్డినేటర్ ప్రియాంక, సూరరత్నం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.